ఒక ఆట ఆడాలన్నా, ఒక డిబేట్/చర్చ జరగాలన్నా ఇరుపక్షముల మధ్య ఒక ఒప్పందం జరగాలి, తరువాత వారి మధ్య ఉండే మధ్యవర్తులు, న్యాయవాదులు, పోలీస్ పర్మిషన్, పెద్దలు మొ॥గు వారు ఉండాలి. ఇరు పక్షములకు సభాధ్యక్షులు ఉంటారు. వాటికి సంబంధించి నియమ నిబంధనలు ఉంటాయి. వాటినే **"కండీషన్స్"** అంటాము. వాటిపై ఇరుపక్షముల వక్తలు (ప్రసంగికులు) ముందు అంగీకారముతో సంతకాలు చెయ్యాలి. వారిని అనుసరించి వారి పెద్దలు సంతకాలు చెయ్యాలి. అప్పుడు అది ఫైనల్ అవుతుంది. ఆ తర్వాత నిర్ణయించిన తేదీలలో డిబేట్‌కు ఎవరు హాజరు కాకపోయినా ఆ వ్యక్తి ఓడిపోయినట్లుగా న్యాయనిర్ణేతలు ప్రకటిస్తారు.

– అలి లేదు, సూలి లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు, ఇలాంటివి ఏమీ లేకుండానే అబద్ధబోధకుడైన విజయప్రసాద్‌రెడ్డి, వాడికి వాడే ఆట ఆడేసుకుని నేనే నెగ్గేసాను అంటూ పగటి కలలు కంటూ వాడికి వాడే గంతులు వేయడం 'వాడు ఒక పిచ్చివాడు' అనడానికి సాదృశ్యంగా నిలిచాడు.

– పెండ్లికూతురు లేకుండా పెళ్ళి ఏమిటి?
– ప్రత్యర్థి లేకుండా పోటీ ఏమిటి?
– పరీక్ష వ్రాయకుండా పాసవ్వడమేమిటి?
– కప్పు లేకుండా గెలిచాననడం ఏమిటి?

ఈ విజయప్రసాద్ అనేవాడికి అసలు బుర్ర ఉందా? ఇంతవరకూ **"కండీషన్స్"** మీద సంతకాలు చెయ్యకుండా వీడి చిందులు ఏమిటి? **"తెలుగు బైబిల్‌నే ఉపయోగించాలి"** అని కండిషన్ పెట్టింది వాడా? నేనా? వాడి కండిషన్స్‌లో 8వ పాయింట్ చదవండి.

> **8 . చర్చ జరుగుతున్నది కేవలం తెలుగులో కనుక, కేవలం తెలుగు బైబిల్ ను మాత్రమే ఉపయోగించాలి. ఇతర భాషల బైబిల్ ల ను ఉపయోగించి వక్తలను,సభికులను,సభాధ్యక్షులను ఇబ్బంది పెట్టరాదని వక్తలు గమనించాలి.**

ఇలా ముందుగానే పోటీ జరుగకుండా ఉండడానికి గట్టు వేసుకుంది వాడా? నేనా? వీడు ఇలాంటి సాతాను సాకులు, సాతాను తంత్రాలు పెడతాడని ముందే ఊహించి వాడు పెట్టుకున్న అంశము (దేవుని ప్రణాళికలో ఉన్నది క్రైస్తవులా? ఇశ్రాయేలీయులా?) "సత్యమునకై పోరాటం" మార్చి 2013 పత్రికలో ప్రచురించుట జరిగినది. ప్రజలకు ముందుగానే నా వర్తమానము నేను మా పత్రిక ద్వారా తెలియపరిచాను. మార్చి 15కు ముందుగానే 10 వీడియోలు తీసి "యుట్యూబ్" ద్వారా ఇంటర్‌నెట్‌లో, ఫేస్‌బుక్‌లో పెట్టాను. ఒకరోజు ఈ అబద్ధబోధకుడు నాకు ఫోన్ చేసి ఎంతో చక్కగా ట్రాప్ చేయడానికి ప్లేన్ చేసాడు. మొదట్లో అయితే చాలా చండాలమైన బూతులు తిట్టాడు, సరిగ్గా వాయించి నోరు మూసుకొని పోరా వెధవ అని నేను అన్నాను. దెబ్బతో ఫోన్ పెట్టేసాడు.

"మీ గురువు పి.డి. సుందర్రావుని తీసుకురారా మాట్లాడతాను" అన్నాను. దానికి వీడు సరియైన సమాధానం చెప్పలేదు. వీడి వాలకం సరిగాలేదని గమనించాను నేను. "బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఇండియా" .... వారికి ఈ-మెయిల్ లెటర్ వ్రాసి వీడి పరిస్థితి ఏమిటో చెప్పమని అడిగాను. పి.డి. సుందర్రావు కుమారుడు లాజరస్ ప్రసన్నబాబుకి ఫోన్ (94406 77780) చేసి విషయం చెప్పాను. లెటర్ పంపించండి అని అన్నాడు. పంపించాను, సమాధానం లేదు. అలా మూడు సార్లు రిమైండర్స్ పంపించినా అతను నాకు సమాధానం వ్రాయలేదు.

ఈలోగా వీడు గొల్లశ్రీనివాస్ అనే పేరుతో నాపై నీచంగా వ్రాస్తూ ఫేస్‌బుక్‌లో పెట్టాడు. గొల్ల శ్రీనివాస్ అనేవాడు ఎవడు? వాడి అడ్రస్+ఫోన్ నెంబర్ ఇవ్వమని అడిగితే వీడు కుంటిసాకులు చెప్పాడు. వాడు ఎవడో వీడికి తెలియనట్లు మాట్లాడాడు. వీడు నాకు ఫోన్ చేసి ట్రాప్ చేద్దామని చూసినపుడు "ఒరేయ్, నీ సొల్లు కబుర్లు ఆపి నీ కండిషన్స్ పంపించు" అని అన్నాను. వీడికి ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడాలో క్లారిటీ లేదట. నన్ను అడుగుతున్నాడు. ఈ లోగా ఎవడో నా పక్షమున ఫోన్ చేసాడట వాడికోసం "శనివారమా? ఆదివారమా?" అనే పోస్టర్ తయారుచేసి పెట్టాడు. సబ్జెక్టు మారిపోయిందేమిటి అని అడిగితే : మీవాడే, ఒకతను ఇది పెట్టమన్నాడు అని చెప్పాడు. అప్పటికే మా పత్రికలో ప్రజల వినియోగార్థం నిమిత్తం "దేవుని ప్రణాళికలో ఉన్నది క్రైస్తవులా? ఇశ్రాయేలీయులా?" అనేది ఫేస్‌బుక్‌లోనూ, నెట్‌లోనూ ప్రపంచమంతా తెలుగు వారికి పంపించడం జరిగింది. దానికి వీడికి ముందే కంగారు పట్టుకొని "మాటమార్చిన ఊసరవెల్లి" అని నాపై ఒక నీచమైన వీడియో క్లిప్పింగ్ పెట్టాడు.

ఈ అబద్ధబోధకుడైన విజయప్రసాద్‌రెడ్డి, ఒకసారేమో పి.డి.సుందర్రావుతో నాకు సంబంధం లేదంటాడు, "బౌ" యూనివర్శిటీ పర్మిషన్ అవసరం లేదు అంటాడు. మరలా డిబేట్‌కి "బౌ" స్టూడెంట్స్ అందరినీ హాజరు పరుస్తాను అంటాడు. వీడి మాటల పొందిక నాకు నచ్చక, "బౌ" యూనివర్శిటీకి లెటర్ వ్రాస్తే, వాళ్ళు అసలు వీడి విషయంలో స్పందించనే లేదు. నిజంగా వీడు అసలు "బౌ" వాడా కాదా? అని నేటికీ "బౌ" యూనివర్శిటీ నిర్ధారించలేదు. అందుకే వీడికి రిటెన్ కండీషన్స్ పంపించాము. మా లాయరుగారి నంబర్+మా సమాజపెద్దల నంబర్లు యిచ్చి వారిని కాంటాక్ట్ చేయమని డిబేట్ ఫైనలైజ్ చేయమని అడిగాము. అక్కడితో వీడు సైలెంట్ అయ్యిపోయి కుక్కలను (బౌ స్టూడెంట్స్) రెచ్చగొట్టడం మొదలు పెట్టాడు. కుక్కలు మొరగడంలో వింతేమి ఉంటుంది? అవి వాటి సహజ లక్షణాలు కదా! "పి.డి.సుందర్రావుని తీసుకుని రా మరియూ మీ యూనివర్శిటీ ప్రిన్సిపల్స్‌ని అందరినీ తీసుకునిరా" అనగానే వీడికి అన్ని నాడులు పడిపోయాయి. చాలామంది పరమతండ్రి బిడ్డలకు సాతానుగాడి తంత్రాలు/కుయుక్తులు/మోసములు/పన్నాగములు అర్థం అవ్వక, పరమతండ్రి సేవకులనే సాతానుగాను, సాతాను సేవకులను దేవుని బిడ్డలుగా నమ్మి మోసపోతూ ఉంటారు. "మీరు వారి ఫలముల వలన తెలుసుకుంటారని" వాక్యం చెపుతుంది.

"సత్యము" అనేది ఎక్కడనుండి ప్రకటింపబడుతుందో అక్కడ సాతాను తిష్ట వేసి ఉంటాడు. ఈ సాతానుగాడు భక్తిహీనులకన్నా భక్తిపరులలోనుండే ఎక్కువగా పనిచేస్తూ ఉంటాడు. మాకు మలికిపురంలో అదే జరిగింది. మా సమాజమునుండే ముగ్గురు దుష్టుల కలయికతో సాతాను పని ప్రారంభం చేసి మా పరిచర్యను పాడుచేయుటకు పూనుకున్నాడు. వీళ్ళు భక్తిహీనులు కాదండి, భక్తిపరులు, ధర్మశాస్త్రోపదేశకులు. ఒకడు ఒకటిన్నర సంవత్సరములు మా ఇంట్లో అద్దెకు ఉండి పదివేల రూపాయలు ఎగ్గొట్టి అబద్ధం ఆడి పోయాడు. ఇంకొకడు తప్పుడు పత్రికవేసి దొరికి పడ్డాడు. మరొకడు వీడు అందరికన్నా మౌనంగా పీకలు కోసే మోసగాడు. మా సమాజసభ్యులను వాడి సమాజ సభ్యులుగా పేరు మార్చి, విదేశీయులతో వ్యాపారం చేస్తూ దొరికిపడ్డాడు. వీళ్ల రంగు ప్రజలకు తెలియజేయడానికి కొంచెం సమయం పట్టింది. కారు దొంగిలించిన దొంగ వెంటనే బోర్డు మార్చేస్తాడు, కలర్ మార్చేస్తాడు, పార్టులు కూడా మార్చగలడు. కాని దొరికిన తర్వాత ఏమౌతాది? అదే జరిగింది. వీళ్ల రంగు బయటపడటానికి కొంచెం టైమ్ పట్టింది. మేము పర్ణశాలల పండుగ పెట్టుకున్న సందర్భంలో మా పండుగ మీటింగ్స్ జరగకుండా మా బేనర్స్ చింపేసి, మా మీద తప్పుడు పత్రికలు వేసి పంచిపెట్టారు. లోకస్తులతో, రాజకీయ నాయకులతో కలిసిపోయి అబద్ధాలు ఆడారు. ఎంతకాలం ఆడగలరు? ఎంతకాలం నమ్మించగలరు? ఎవడో "సహోదరుని భార్యను" నేనేదో చేసానని వ్రాసాడు. ఆ సహోదరుడి పేరు వ్రాయలేదు, ఆ ఆడదాని పేరు వ్రాయలేదు. వ్రాస్తే వాళ్ల బంధువులు ఊరుకోరు.... ఏమైనా చేస్తారు. అందుకు వాళ్ల పేర్లు వ్రాయరు. మేము తెరగా దొరికాము మా పేర్లు వ్రాసాడు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే దుష్టులు వీళ్లు. అందుకే పరువునష్ట దావా వేసేసరికి కుడితిలో పడ్డ ఎలకలా కొట్టుకుంటున్నారిప్పుడు. ధర్మశాస్త్రోపదేశ యాజకుడికి అన్నీ తెలుసు. కాని మాదగ్గరకొచ్చేసరికి అబద్ధాలు ఆడి నోరు తెరుస్తాడు. మిగతా చోట్ల మూగకుక్కలా మౌనంగా ఉంటాడు. బేనర్స్ ఎవరు చింపారో ఈ కౌజుపిట్ట యాజకుడికి (యిర్మీయా 17:11) తెలుసు. కాని అబద్ధాలు వ్రాస్తూ ఉంటాడు, అబద్ధాలు చెపుతూ ఉంటాడు. ఇతడి బారిన పడిన శిష్యులకి నిజం తెలుసు. కాని అబద్ధాలే ఆడతారు. ఇది వీరి నిజస్వరూపం. వీరు భక్తిహీనులు కాదండి, భక్తిరూపం ధరించిన సాతాను సంబంధులు, సబ్బాతీయులు, ధర్మశాస్త్రోపదేశకులు, స్వనీతిపరులు, సున్నతులు చేయించుకుంటూ, సత్యాన్ని ఖూనీచేస్తూ భక్తిపరుల్లా నటిస్తున్నారు. ఇంతగొప్ప భక్తిపరులు యస్.ఐ గారు అడుగుతున్నప్పుడు "బ్యానర్స్ మేమే చింపామండి, చెడుపత్రిక మేమే వేసామండి" అని ధైర్యంగా చెప్పాలిగదా? చెప్పరు. అక్కడ లంచాలు యిచ్చి నిజాన్ని దాచడానికి ప్రయత్నిస్తున్నారు. రాజకీయ నాయకుల, గ్రామనాయకుల అండ కోసం ప్రాకులాడేవారు పరమతండ్రిని ఎలా నమ్మినట్లు? సమాజాన్ని ప్రక్కకి తీసి కొన్ని వందల ఉత్తరాలు అమెరికాకి వ్రాసి అడుక్కునే వాడు పరమతండ్రిమీద ఎలా ఆనుకున్నట్లు? వీళ్ల క్రియలు చూడాలి గాని పైరూపం చూస్తే అందరూ భక్తిపరుల్లాగే కనిపిస్తారు. ఒక్కడు నిజం చెప్పడు. సాతాను అలా వాడుకుంటుంది భక్తివేషం వేయించి.

అదే మాదిరిగా ఈ విజయప్రసాద్‌రెడ్డి అనే ఇతను కూడా భక్తిరూపంలో ఉన్న సాతాను ఏజెంట్. మీకు ఈజీగా అబద్ధబోధకులు తెలియాలంటే, ముందు మీరు "ఆది అపోస్తలులు ఏమి బోధించారో తెలుసుకోవాలి" వారి బోధ మీకు తెలిస్తే, అబద్ధబోధ చాలా తేలికగా గుర్తించివెయ్యవచ్చు. ఇదిగో మేము బోధిస్తున్న అపోస్తలుల బోధ.

1. ఆయన పేరు యషువ మెస్సీయ అని బోధించుట...................... అ॥కార్య 26:14,15
2. యషువ మెస్సీయ నామములో బాప్తీస్మము ఇచ్చుట.......................... అ॥కార్య 2:38-40
3. ఏడవదినమైన విశ్రాంతిదినమున ఆరాధనకు కూడుట.......................అ॥కార్య 13:42-44
4. బైబిలు పండుగలను ఆచరించుట.................................................. అ॥కార్య 2:1, 20:16
5. బైబిల్ క్యాలెండర్‌ను కలిగి ఉండుట.............................................. అ॥కార్య 1:7
6. యావె నియామక కాలములను పాటించుట.................................. 1కొరింథీ 11:17, 14:26
7. పాద ప్రక్షాళన ద్వారా ఒకరి పాదములను కడుగుకొనుట............................ యోహాను 13:12-16
8. సంవత్సరమునకు పస్కా (రొట్టె-ద్రాక్షారసము) ఆచరించుట.......... 1కొరింథీ 5:7,8
9. ధర్మశాస్త్రము ఉందని బోధించుట, దానికి విలువ ఇచ్చుట............ రోమా 4:15, 5:13
10. నెలపొడుపు ఆరాధనకు కూడుట................................................ యెషయా 66:23, కొలస్సీ 2:16
11. అబద్ధబోధలను ఖండించుట.............................................................. అ॥కార్య 15:1..
12. బైబిలు ఏది సత్యమని చెపుతుందో అవన్నీ బోధించుట................... మత్తయి 28:20

"బౌ" స్టూడెంట్స్ ఎవరికీ ఆది అపోస్తలుల బోధ తెలియదు. వాళ్లు ఎవరూ అసలు రక్షింపబడలేదు. వాళ్ల విధానాలు అన్నీ అపోస్తలుల బోధకు వ్యతిరేకమైనవే:

ఖండితంగా చెప్పాలంటే "బౌ" డైరెక్టర్ పి.డి. సుందర్రావుకి "ఆది అపోస్తలుల బోధ" తెలియదు. అతనికి అసలు బైబిలే తెలియదు అని నేను ఘంటాపదంగా చెప్పగలను. అతని కుమారుడు లాజరస్ ప్రసన్నబాబు వ్రాసిన తప్పుడు బోధకు మేము మా పత్రిక ద్వారా జవాబు యివ్వడం జరిగింది. 1992లో పి.డి.సుందర్రావుతో ముఖాముఖిగా దెబ్బలాడి జయశాలి (ప్రకటన 6:2) అంటే సాతాను అని చెప్పి ఓడించడం జరిగింది. అతను ఒప్పుకోలేక ఆఖరికి 10 సం॥రాల తర్వాత రిఫరెన్సు ప్రకటన 6:2 తీసేసాడు గాని జయశాలి అని అలాగే ఉంచుకున్నాడు. నాకు తెలిసినంతవరకూ అనేకమంది క్రైస్తవబోధకులకు సత్యము తెలిసి, ఏమీ చేయలేని స్థితిలో మౌనస్థితిలోకి దిగిపోయారు. కాని ఈ "బౌ"గాళ్ళు నేరువేసుకుని పడిపోవడం, ఎదుటివారిని దూషించడం, ఫోనులుచేసి బెదిరించడం, సవాళ్లు చేయడం, నీచంగా తిట్టడం, ఇలాంటి పనికిమాలిన పనులలో ప్రావిణ్యం పొందుతున్నారు. ఇలాంటి పనులు చేయడంలో వీళ్లు అగ్రగన్యులు. ఎవడికీ ఎ.బి.సి.డి...లు రాకపోయినా గాని ప్రగల్భాలు బాగా పలుకుతూ ఉంటారు. పి.డి.ఎస్ కూడా వందలమందితో వచ్చి వాళ్ల గురించి, వీళ్ళ గురించి నీచంగా మాట్లాడేసి సవాళ్లు చేస్తాడుగాని అతను ఎవరితోను ఇంతవరకూ ముఖాముఖిగా డిబేట్ చెయ్యలేదు, ఇకముందు కూడా చెయ్యడు. సవాళ్లు విసురుతాడు, ఎవరూ స్పందించకపోతే నా అంత మొనగాడే లేడు అన్నట్లు హెచ్చించుకుంటాడు. ఒకవేళ ఎవరైనా స్పందిస్తే వాళ్ల డిబేట్‌కు రాకుండా ఉండేలాంటి నిబంధనలు/కండీషన్స్ పెట్టి "వాళ్ళు రావడంలేదు, పారిపోతున్నారు, భయపడిపోతున్నారు" అంటూ సోదె చెపుతాడు. ఇక అతని అనుచరులు "బౌ" కుక్కలు (స్టూడెంట్స్) వాళ్ళపై మొరుగుతూ, బూతులు తిడుతూ, రెచ్చగొడుతూ, చెయ్యవలసిన అన్ని సాతాను చేష్టలు చేస్తూ ఉంటారు. వీళ్లు ముస్లిమ్స్‌ను ఛాలెంజ్ చేసారు. నేను ఆ ముస్లిమ్స్‌తో మాట్లాడితే వారు ఇదే చెప్పారు. వీళ్లని అడిగితే మా కండీషన్స్‌కి ఒప్పుకోవడం లేదంటారు. వాస్తవానికి వీళ్ళంత "పిరికి సన్నాసులు" క్రైస్తవులలో ఎవరూ ఉండరు. ఇదే నాటకం నా దగ్గర ఆడుతున్నాడు విజయప్రసాద్‌రెడ్డి. పి.డి.ఎస్ అంటుంటాడు "సంతకం పెట్టమనండి, రింగ్‌లోకి రమ్మనండి" అని:మరి ఈ రూలు వీరికి వర్తించదా? సంతకం పెట్టకుండా, రింగ్‌లోకి రాకుండా నేను ఎలా డిబేట్ చెయ్యాలి? ఈ విజయప్రసాద్‌రెడ్డి అనేవాడు ఇదివరకు కూడా కొంతమంది దైవసేవకులను చాలా నీచంగా మాట్లాడి, పోలీస్‌స్టేషన్లలో కేసులు కూడా పెట్టి వాళ్ళను యిబ్బందులకు గురిచేసిన సంఘటనలు ఉన్నాయి. వీడు నాకు ఒకసారి ఫేస్‌బుక్‌లో మెసేజ్ పంపుతూ "మలికిపురం వచ్చి నిన్ను పాతేసి వెళ్ళిపోగల కెపాసిటీ గల వాడ్ని" అని వ్రాసాడు. వీడు తిట్టిన తిట్లు చాలా చండాలమైనవి. వీడి నోరు అంతా కంపు; చాలా రకాలుగా నన్ను తిట్టి మానసికంగా చాలా గాయపరిచాడు. వీడే కాదండి, "బౌ" కుక్కలందరూ ఇదే పని. అందరి లెటర్స్ నేను జాగ్రత్తచేసి ఉంచాను. ఎవడెవడు ఏ విధంగా మాట్లాడారో ఒక వీడియో తయారుచేసి మీముందు ఉంచుతాం. అప్పుడు చూడండి వీళ్ళబ్రతుకు ఎలాంటిదో? ఒక్కడికి మారుమనస్సులేదు, సరియైన బాప్తీస్మం తీసుకున్నవాడు ఒక్కడు కూడా లేడు. ఆది అపోస్తలుల బోధ మచ్చుకైనా వీళ్ళకు తెలియదు. ఇలాంటి పనికిమాలిన వెధవలనందరినీ తయారుచేసాడు పి.డి.సుందర్రావు. వీళ్ల విషయంలో క్రైస్తవ సమాజమంతా సిగ్గుపడాలి. చిన్న క్విజ్‌కి సమాధానం చెప్పలేని చేతగానాగం ఈ "బౌ"గాళ్లు. క్రైస్తవ సమాజమా! వీళ్ళని బహిష్కరించండి. వీళ్లు దేవుని పిల్లల వేషము వేసిన సాతాను రాయబారులు. పి.డి సుందర్రావుతో పాటు వీళ్ళెవరికీ బేసిక్ బైబిలు ఎలిమెంట్స్ కూడా తెలియనివారని ఈ పత్రికాముఖంగా మీకు తెలియపరచుచున్నాను. కాదని వీరు ఋజువు చేయగలిగితే కండిషన్స్ మీద సంతకాలు చేసి, పి.డి.సుందర్రావుని, "బౌ" ప్రిన్సిపల్స్‌ని, "బౌ" స్టూడెంట్స్‌ని ముఖాముఖిగా రమ్మనండి. "ఆది అపోస్తలులు ఏమి బోధించారో, ఏది రక్షణనామముగా చెప్పారో? ఏ నామంలో వారు బాప్తీస్మములు యిచ్చారో? ఏఏ పండుగలు వారు చేసారో? ఏ రోజున వారు ఆరాధనకు కూడుకునేవారో? అన్నీ బహిరంగంగా వాక్యప్రకారం తేల్చుకుందాం. రమ్మనండి.

– పెళ్ళికూతురు లేకుండా పెళ్ళిచేసేసుకున్నాను అని పిచ్చి గంతులు వేస్తున్న విజయప్రసాద్‌రెడ్డి కాపురం కూడా ఒక్కడే చేసేసుకుని, ఒక్కడే పిల్లల్ని కనేస్తున్నాను అంటే నమ్మడానికి నేనేమైనా రంజిత్ ఓఫిర్‌నా? లేక దినకరన్‌నా?, లేక సతీషకుమార్‌నా? లేక జాషువా పట్టాభినా? లేక అతని చుట్టుప్రక్కలనున్న దైవసేవకుల లాంటివాడిననుకున్నాడా? లేక అనేకమంది దైవసేవకులను పేర్లుపెట్టి దూషించిన వారిలాంటి వాడిని అనుకున్నాడా? దిస్ ఈజ్ బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ. నీవు కండీషన్స్ మీద సంతకాలు పెట్టి, డిబేట్‌కి సిద్ధమవ్వు. నేను సాతాను పెద్దకొడుకునో, నీవు సాతాను పెద్దకొడుకువో తేల్చుకుందాం. చీరకట్టుకొని, గాజులు తొడుక్కుంది ఎవరో తేల్చుకుందాం చూడుమరి: నీవు నన్ను ఎంత నీచమైన సవాల్ చేసావో, అదే నీవు అన్వయించుకొని కండిషన్స్‌మీద సంతకాలు పెట్టు. అప్పుడు చూసుకుందాం: నీవు అబద్ధబోధకుడవో నేను అబద్ధబోధకుడనో?........

ఒరే....పిచ్చి విజయప్రసాద్ రెడ్డీ! ఇంకోసారి వ్రాస్తున్నాను చూడు :

– పెళ్ళికూతురు లేకుండా పెళ్ళి ఏమిటిరా?
– ప్రత్యర్థి లేకుండా పోటీ ఏమిటిరా?
– పరీక్షలు వ్రాయకుండా పాస్ అవ్వడం ఏమిటిరా?
– కప్పు చూపించకుండా గెలుపు ఏమిటిరా?
– కండీషన్స్ మీద సంతకాలు చెయ్యకుండా నీ చిందులు ఏమిటిరా?
– సింహం తోలు తొడుక్కుని కుక్కలా మొరగడం ఏమిటిరా?
– ఫేస్‌బుక్ టు ఫేస్‌బుక్ ఎందుకురా?
– ఫేస్ టు ఫేస్ తేల్చుకుందాం రా!

ఇదే నీకు నా ఆఖరి ఛాన్సు. వస్తావా? రా! లేదా శాశ్వతముగా నోరు మూసుకొని ఉండు.

# రక్షణ యూదుల నుండియే కలుగుచున్నది (యోహాను 4:22)

క్రైస్తవ ప్రపంచంలో తరచుగా వినిపించే మాట ఏమిటంటే ఇశ్రాయేలీయులు వేరు, క్రైస్తవులు వేరు. ఇశ్రాయేలీయుల పండుగలు వేరు, క్రైస్తవుల పండుగలు వేరు, ఇశ్రాయేలీయులు పాతనిబంధన క్రింద ఉన్నారు, మనం క్రొత్తనిబంధన క్రింద ఉన్నామని భావిస్తూ ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఇశ్రాయేలీయులతో క్రైస్తవులకు ఎట్టి సంబంధము లేదు అనేది వీరి భావన. ఇది నూటికి నూరు శాతం వాక్య విరుద్ధం. అన్యజనులకు యూదులకు మధ్య ఉన్న సంబంధం చాలా మర్మముగా ఉన్నది. ఈ మర్మము ఆత్మమూలముగా ఎలోహీం పరిశుద్ధులగు అపోస్తలులకును, ప్రవక్తలకును బయలుపరచబడి యున్నట్టుగా పూర్వకాలములయందు మనుష్యులకు, నేటికాలములో ఉన్న క్రైస్తవులకు కూడా తెలియపరచబడలేదు. **ఈ మర్మమేదనగా – అన్యజనులు, సువార్తవలన మెస్సీయ యషువ నందు, యూదులతో పాటు సమాన వారసులగును, ఒక శరీరమందలి సాటి అవయవములును (ఒక శరీరమందలి సాటి అవయవములు) వాగ్దానములో పాలివారునై యున్నారనునదియే (ఎఫెసీ 3:5)** ఒక చెట్టుకు కొమ్మలు, రెమ్మలు ఆకులు మొదలైన భాగాలు ఎలా కలిసిపోయి ఉంటాయో, ఒక శరీరమందలి వివిధ అవయవాలు ఎలా ఒక్కటిగా అమరి ఉంటాయో అదేవిధంగా సంఘమనే శరీరానికి యూదులు, అన్యజనులు వివిధ అవయవాలుగా అమరియున్నారు. ఈ సంఘానికి శిరస్సు యషువ మెస్సీయ. ఇంతగా యూదులు, అన్యజనులు కలిసిపోయారని వాక్యం చెబుతుంటే ఇశ్రాయేలీయులు వేరు, క్రైస్తవులు వేరు అని భావించడం వీరి ఆత్మీయ గ్రుడ్డితనానికి నిదర్శనం. యూదుల ఎలోహీంను నమ్ముకుంటూ, యూదులచే వ్రాయబడిన పుస్తకాలను (బైబిల్) చదువుతూ యూదులతో సంబంధం లేదనడం క్రైస్తవ జనాంగం యొక్క మూర్ఖత్వానికి పరాకాష్ఠ. అసలు ఈ క్రైస్తవులు అన్నపదమే తప్పు. ఎందుకంటే క్రైస్తవులు అన్న పదానికి అర్థం క్రీస్తును వెంబడించువారు లేదా క్రీస్తు నందు విశ్వాసముంచువారు. కాని ఆయన మెస్సీయ అని పిలువబడ్డాడు. మెస్సీయగారు నజరేతులో పెరిగినందున నజరేయుడు అని పిలువబడ్డారు. ఈయనను వెంబడించిన వారిని లేక విశ్వాసముంచిన వారిని కూడా నజరేయులు అని పిలిచేవారు (నజరీన్స్). ఈ నజరేయులలో మొట్టమొదటి వారు యూదులే. ఆ తర్వాత అన్యజనులు కూడా మెస్సీయగారి యందు విశ్వాసముంచిన తర్వాత వీరు నజరేయులలో చేర్చబడ్డారు. వీరందరూ (యూదులు+అన్యజనులు) ఆది అపోస్తలుల కాలంలో యూదుల సమాజమందిరములో ప్రతీ విశ్రాంతిదినమందు, ఇతర నియామక కాలములలోను కూడుకొని ఒక్క ఎలోహీమైన యషువ మెస్సీయనే ఆరాధించేవారు. యషువ మెస్సీయ మరణించి తిరిగి లేచి పరలోకానికి ఆరోహణుడైన తరువాత తిరిగి పెంతెకోస్తు దినమందు పరిశుద్ధాత్మ రూపంలో తన శిష్యులపైకి దిగివచ్చాడు. పరిశుద్ధాత్మ చేత నడిపించబడిన యూదులైన అపోస్తలులు "యషువయే మెస్సీయ" అని యరూషలేము, పరిసర ప్రాంతాలలో ప్రకటించారు. ప్రతీఒక్కరూ మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము "యషువ మెస్సీయ" నామంలో బాప్తీస్మము (తవేలా) పొందాలని ప్రకటించారు. ఆ కాలంలో కొర్నేలీ లాంటి అన్యజనులనేకులు యషువ మెస్సీయ నందు విశ్వాసముంచారు. అన్యజనులపై సహితం పరిశుద్ధాత్మ దిగి రావడాన్ని ప్రత్యక్షంగా చూసిన అపోస్తలులు, అన్యజనులకు సహితం పరమతండ్రి జీవార్థమైన మారుమనస్సు అనుగ్రహించాడని తెలుసుకొని చాలా సంతోషించారు. ఈ విధంగా పరమతండ్రి అన్యజనులకు యూదులతోపాటు సమాన వారసత్వాన్ని కల్పించాడు. యషువ మెస్సీయను నమ్మిన యూదులు, అన్యజనులు ఒకే చోట కూడుకొని ఆయనను ప్రార్థించడం, ఆరాధించడం వంటివి చేసేవారు. ఆ తర్వాత యరూషలేములో గొప్ప హింస కలిగినందున వారు చెదరిపోయారు. అపోస్తలులు ప్రపంచమంతా తిరిగి యషువ మెస్సీయను ప్రకటించారు. క్రీ.శ 70లలో టైటస్ చక్రవర్తి యరూషలేమును సమూల ధ్వంసం చేసి యూదులలో కొందరిని చంపగా మిగిలిన వారు ప్రాణాలు అరచేత పట్టుకొని ప్రపంచమంతటా చెదరిపోయారు. సువార్త అన్యజనుల మధ్యకు వచ్చింది. అన్యజనులలో అనేకులు యషువ మెస్సీయను తమ స్వకీయ రక్షకుడిగా అంగీకరించడం, యషువ మెస్సీయ నామములో బాప్తీస్మము తీసుకోవడం వంటి కార్యాలు జరగడం ప్రారంభమయ్యాయి. అన్యజనులలోసహితం గొప్ప సూచకక్రియలు , అద్భుతాలు, మహత్కార్యాలను అపోస్తలుల ద్వారా పరమతండ్రి జరిగించాడు. ఈ విధంగా అంతా చక్కగా జరుగుచున్న సమయంలో సర్వలోకాన్ని మోసపుచ్చువాడును అపవాదియైన సాతాను ఎంటరయ్యాడు. ఎక్కడ ప్రజలంతా పరమతండ్రివైపు తిరిగిపోతారో అని బెంగపెట్టుకొని వీరిని ఎలాగైనా పరమతండ్రినుండి దూరం చేయాలని ప్లాను వేసాడు. ఆదిలో హవ్వను పట్టుకున్నట్టే కాన్‌స్టంటైన్ వంటి రోమన్ చక్రవర్తులను పట్టుకున్నాడు. వారి ద్వారా పరిశుద్ధ గ్రంథములో సమూల మార్పులు చేయించాడు. పాపక్షమాపణ నిమిత్తం ప్రతీఒక్కరు బాప్తీస్మము పొందవలసిన నామం, రక్షణార్థ నామము, గబ్రియేల్ దూతచే ప్రకటింపబడిన నామము అయిన "యషువ మెస్సీయ" నామమును లేకుండా చేసి భాష భాషకు ఆయన పేరును మార్చివేసాడు. ఐసస్ క్రిస్టోస్ (గ్రీకు), జీసస్ క్రైస్ట్ (ఇంగ్లీషు), యేసుక్రీస్తు (తెలుగు), ఈసా మస్సీ (హిందీ) మొదలగు పేర్లు ఆ విధంగా వచ్చినవే. అదేవిధంగా ఆదాము కాలమునుండి ఉన్న విశ్రాంతిదినమును, విశ్రాంతిదినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము అని మోషే ద్వారా ఇచ్చిన ఆజ్ఞను పాటించనీయకుండా ఆదివారము ఆరాధనను తెరమీదకు తీసుకొని వచ్చాడు. అంతేగాక నెలపొడుపు, పస్కా పెంతెకోస్తు మరియు పర్ణశాలల పండుగలు నిత్య కట్టడలుగా పరమతండ్రి సమస్త మానవాళికి నియమిస్తే వాటి స్థానంలో పరమతండ్రి ఎన్నడూ చేయమని చెప్పని, మన పితరులెవరికీ తెలియని పండుగలైన గుడ్‌ఫ్రైడే, ఈస్టర్, క్రిస్మస్ మరియు న్యూ ఇయర్‌లను ప్రవేశపెట్టాడు. సృష్టికర్తయైన యావెకును మానవులకు మధ్యవర్తి "యషువ మెస్సీయ"గా పరమతండ్రియే మధ్యవర్తిగా ఉన్నాడని అపోస్తలులు ప్రకటిస్తే ఆయన స్థానంలో ఒక క్రొత్త మధ్యవర్తిని ప్రవేశపెట్టాడు. అతనే "పోప్". మనం చేసే పాపాలు అన్నీ ఈయనకు (పోప్‌కు) చెప్పుకుంటే ఆయన పరమతండ్రికి రికమెండ్ చేసి మన పాపాల్ని తీసివేయిస్తాడని దుష్ప్రచారం చేయించాడు. జీవించిన వారివి మాత్రమే కాకుండా మరణించిన వారి పాపాలు కూడా పోతాయని భ్రమింపజేసి పాప పరిహార వ్రతాల పేరుతో విస్తారమైన ధనాన్ని పోప్‌లు పోగేసుకున్నారు. వీరిని కాదన్నవారిని హత్య చేయించారు. ఇలా వీరి చేతిలో మరణించినవారి సంఖ్య దాదాపు 5 మిలియన్ల దాకా ఉంటుందని ఒక అంచనా! ఈ విధంగా అసలుకు నకిలీలు తయారు చేసి జనం మీదకు వదిలాడు అపవాదియైన సాతాను. వీడి మోసంలో చిక్కుకొని ప్రజలు చేయవలసిన వాటిని వదిలిపెట్టి చేయకూడనివి చేస్తున్నారు. పరమతండ్రి ఎవరైనా పంపించి వారిచేత ఆయన నిజమైన నామమును, నియామకకాలాలను, ఆజ్ఞలను, కట్టడలను ప్రకటింపచేస్తుంటే ప్రజలు వాటిని వినడంలేదు సరికదా అవి యూదులకు మాత్రమే, క్రైస్తవులకు కాదు అని వాదిస్తున్నారు. విశ్వాసులకేమో తమ పాస్టర్ల మీద ఎంతో గురి, గౌరవం! వీరికేమో సత్యం తెలియదు, తెలిసినా చెప్పరు!! మరి ఎలాగు రక్షింపబడతారు?

ఈ మధ్యకాలంలో బైబిల్ కాలేజీలో లెక్చరర్‌నని చెప్పుకుంటూ "పరమతండ్రి ప్రణాళికలో ఇశ్రాయేలీయులు-క్రైస్తవులు" అంటూ చర్చ మొదలుపెట్టి చివరకు ఇశ్రాయేలీయులు వేరు, క్రైస్తవులు వేరు, ఇశ్రాయేలీయుల పండుగలు వేరు, క్రైస్తవుల పండుగలు వేరు అంటూ చెత్త బోధలు చేసాడు. ఈయనగారు ఆత్మజ్ఞాని, దైవజ్ఞానినని చెప్పుకొని విర్రవీగే ఒక క్రైస్తవబోధకునికి అభిమాన శిష్యుడు. మరి ఆత్మజ్ఞానులు, దైవజ్ఞానులు, బైబిల్ కాలేజీల లెక్చరర్లు, రైట్, మోస్ట్ రెవరెండ్లకే ఇశ్రాయేలీయులకు, క్రైస్తవులకు మధ్య సంబంధము అర్థం కాకపోతే ఇక అప్పుడప్పుడు బైబిల్ తీసి ఏదో చదివామన్నా పేరుకు చదివే విశ్వాసులకు అర్థమవుతుందా?? లేఖనముల ప్రకారం సమస్త మానవజాతి రెండే రెండు రకాలుగా ఉన్నారు. వారు ఇశ్రాయేలీయులు-అన్యులు. ఇశ్రాయేలీయులు ఆదినుండి పరమతండ్రితో సహవాసం కలిగినవారు. అన్యజనులు పరమతండ్రిని ఎరుగక విగ్రహారాధన చేసేవారు. కాబట్టి భక్తివిషయంలో ఇశ్రాయేలీయులు అన్యజనులకంటే చాలా చాలా సీనియర్లు. వీరి సీనియార్టీని లేఖనాల ప్రకారం పరిశీలిస్తే **"ఇట్లు అబ్రహాము మొదలుకొని దావీదు వరకు తరములన్నియు పదునాలుగు తరములు. దావీదు మొదలుకొని యూదులు బబులోనుకు కొనిపోబడిన కాలము వరకు పదునాలుగు తరములు; బబులోనుకు కొనిపోబడినది మొదలుకొని మెస్సీయ వరకు పదునాలుగు తరములు."** మొత్తం 42 తరాలు. తరమునకు సరాసరి 70 సంIIరాలు వేసుకున్నా 42×70=2940 సంIIరాలు అంటే దాదాపు 3000 సంIIరాలు సీనియార్టీ. మరొక వైపు అన్యజనుల పరిస్థితి చూస్తే ఇశ్రాయేలీయులతో సహపౌరులు కాక, పరదేశులును వాగ్దాన నిబంధనలను లేని పరజనులను, నిరీక్షణ లేనివారును, లేక ఎలోహీం లేనివారునైయుండి మెస్సీయకు దూరస్థులై ఉన్నారు. (ఎఫెసీ 2:12,13) అట్టి స్థితిలో ఉన్న అన్యజనులను తన యొక్క రక్తము వలన ఇశ్రాయేలీయులకు, అన్యులకు మధ్య ఉన్న ద్వేషమనే గోడను కొట్టివేసి ఉభయులను ఏకం చేసాడు. **మరియు ఆయనవచ్చి దూరస్థులైన మీకును (అన్యులు) సమీపస్థులైన వారికిని (ఇశ్రాయేలీయులకు) సమాధాన సువార్తను ప్రకటించెను. ఆయన ద్వారానే మనం ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగియున్నాము. కాబట్టి మీరికమీదట పరజనులును పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును ఎలోహీం యింటివారునై యున్నారు (ఎఫెసీ 2:17-19)**

సహోదరులారా! ప్రపంచంలో ఏ జాతివారైనను, ఏ భాష మాట్లాడువారైననూ, ఏ మతానికి చెందిన వారైననూ ముస్లింల దేవుడైన "అల్లా"ను నమ్ముకుంటే వారేమి చేస్తున్నారు? వారు అప్పటివరకు తాము పాటిస్తున్న మతాచారాలన్నిటిని వదిలిపెట్టి ముస్లిమ్‌ల మత గ్రంథమైన "ఖురాన్" ప్రకారం నడుచుకొంటారు. అదే విధంగా ముస్లిం సమాజం జరుపుకునే రంజాన్ మొహర్రం వంటి పండుగలను చేసుకుంటారు. ప్రతీ శుక్రవారం మసీదులో నమాజు చేస్తారు. "మక్కా" యాత్ర చేస్తారు. అదేవిధంగా హిందువులు పూజించే శ్రీకృష్ణుడ్ని నమ్ముకుంటే "కృష్ణాష్టమి" వంటి పండుగలు చేసుకుంటారు. భగవద్గీత చదువుతారు. అమెరికా మొదలగు పాశ్చాత్య దేశాల వారు కొందరు శ్రీకృష్ణుడిని నమ్ముకుంటూ "అంతర్జాతీయ కృష్ణ చైతన్య సమాజం" (ఇస్కాన్)గా ఏర్పడిన విషయం అందరికీ తెలిసిందే. ఇటువంటివే మరికొన్ని మతాలలో ఉన్నాయి. మరి ఇశ్రాయేలీయుల ఎలోహీంయైన "యావె" మాత్రమే నిజమైన సృష్టికర్తయని, ఆయనే శరీరధారిగా ఈ లోకానికి వచ్చి "యషువ మెస్సీయ" అను నామంలో ఈ లోకంలో జీవించి సర్వలోక పాపపరిహారం నిమిత్తం మ్రానుపై ఆయన మరణించాడని ఆయన మ్రానుపై చిందించిన రక్తం ద్వారానే మన పాపాలు పోతాయని నమ్ముచున్న ఈ ప్రజలు ఏమిచేయాలి? పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన విధంగా నడవాలా వద్దా? ఇశ్రాయేలీయులు ఏడవ రోజున ఆయనను ఆరాధించినట్లు వీరుకూడా ప్రపంచంలో ఏమూలనున్నాసరే ఏడవ దినముననే ఆరాధించాలి కదా! అలాగే యూదుల పండుగలైన పస్కా పెంతెకోస్తు పర్ణశాలల పండుగలు చేయాలి కదా! యూదులు చేస్తున్నట్లే ప్రతీ నెలా మొదటి దినమున సమాజంగా కూడుకొని ఆయనను ఆరాధించాలి కదా! పరమతండ్రి మోషే ద్వారా ఇశ్రాయేలీయులకిచ్చిన ఆజ్ఞలు, కట్టడల ప్రకారం వీరు జీవించాలి కదా? మరి అలా చేస్తున్నారా? లేదే? కాబట్టి ఇప్పటికైనా మీ ఆత్మీయ గ్రుడ్డితనమును తొలగించుకొని వాస్తవంలోనికి రండి. హెబ్రీయుల ఎలోహీం అయిన యావె వాక్కు ఏమని వ్రాయబడి ఉంది, మనమేం చేస్తున్నాము అని ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోండి. అప్పుడు ఏం చేయాలో మీకే బోధపడుతుంది. **యూదులు తెలిసినదానిని ఆరాధించువారు అని, అన్యజనులు వారికి తెలియనిదానిని ఆరాధించువారు** (యోహాను 4:22) అని యషువ మెస్సీయ సమరయ స్త్రీతో చెప్పడం జరిగింది. కాబట్టి ఎలోహీం గురించి తెలిసిన యూదుల వెంబడి ఎలోహీం గురించి తెలియని అన్యజనులు నడవాలి. ఆయా భాషలు మాట్లాడు అన్యజనులలో పదేసిమంది యొక్క యూదుని చెంగుపట్టుకొని – ఎలోహీం మీకు తోడుగా ఉన్నాడను సంగతి మాకు వినబడినది గనుక మేము మీతో కూడా వత్తుమని అన్యజనులు చెబుతారని జెకర్యా ప్రవచించుచున్నాడు (జెకర్యా 8:23) యూదులు అన్యజనుల కంటె ప్రతీ విషయములోనూ అధికులై ఉన్నారని, యావె వాక్కులు మొదట యూదులవశము చేయబడ్డాయని (రోమా 3:2) దత్తపుత్రత్వమును, మహిమయు, నిబంధనలును, ధర్మశాస్త్రప్రధానమును అర్చనాచారాదులును వాగ్దానములును వీరివని, పితరులు వీరివారని, శరీరమునుబట్టి మెస్సీయ యూదులలో పుట్టాడని (రోమా 9:4,5) అపోస్తలుడైన సౌలు ప్రకటిస్తున్నాడు. అంతటి ఘనచరిత్ర గలిగిన యూదులనుండి అన్యజనులు నేర్చుకోవలసినది పోయి యూదులతో సంబంధం లేదనడం మూర్ఖత్వం గాక మరేమిటి??

ఈ మధ్య ఒక క్రైస్తవ స్నేహితునితో వాక్యం గురించి సంభాషించుచుండగా ఆ స్నేహితుడు ఒక సందర్భంలో నాకు యూదులంటే పడదు. వారు దుష్టులు, దుర్మార్గులు. వారు మన ప్రభువుని చంపేయమని రోమన్లకు అప్పగించారు అని అన్నాడు. అప్పుడు నేను – చూడు స్నేహితుడా! ఇదంతా ఆదిలో ఉన్న పరమతండ్రి సంకల్పం చొప్పున జరిగింది తప్ప వేరే ఏమీ కాదు. ఆయనను ఎవరూ చంపలేరు. తనకు తానుగా నిర్ణయించుకొని ఆయన మ్రానుపై మరణించాడు. అప్పటి కాలములో యూదులు ఆత్మీయ స్థితి బహు ఘోరంగా ఉన్నది. మీరు వినుట మట్టుకు విందురు గాని గ్రహింపనే గ్రహింపరు; చూచుట మట్టుకు చూతురు గాని కాననే కానరని పరమతండ్రి యావె ప్రవక్తయైన యెషయా ద్వారా సెలవిచ్చిన విధంగా పితరుల కాలమునుండి తాము పూజించుచున్న సర్వాధికారియైన యావె ప్రవక్తలనోట ప్రవచింపబడిన విధంగా మెస్సీయగా వస్తాడని తాము ఎదురుచూస్తున్న ఇశ్రాయేలీయుల జనాంగానికి తీరా ఆయన లేఖనముల ప్రకారంగానే కన్య గర్భాన జన్మిస్తే ఆయనను గుర్తించలేకపోయారు. ఆయన చేసిన ఎన్నో సూచకక్రియలను, మహత్కార్యాలను కళ్ళారా చూసినా ఆయనెవరో తెలుసుకోలేక పోయారు. ఆయన చేసిన బోధలు విని ఆశ్చర్యపడ్డారు గాని వారి మనో నేత్రములకు గ్రుడ్డితనం కలుగడం వల్ల ఈయనే మనం ఎదురు చూచిన మెస్సీయ అని గ్రహించలేకపోయారు. ఆయనను ఒక ప్రవక్తగా, మనుష్యకుమారునిగా, బయెల్జెబూలుగా, జనులను మోసపుచ్చువాడుగా చూసారు. అందువల్ల మెస్సీయను మ్రానువేయమని అరిచారు. ఈ విధంగా మెస్సీయ మ్రానుపై మరణించడం వల్ల, మ్రానుపై ఆయన చిందించిన రక్తం వలన మనకు (అన్యజనులు) పాపక్షమాపణ కలిగింది. మనకు రక్షణ భాగ్యం కలిగింది. అంతవరకూ తెలియనిదానిని ఆరాధించున్న మనము మన సృష్టికర్త ఎవరో తెలుసుకోగలిగాము. ఇంతగొప్ప రక్షణ మనకు దొరకడానికి కారణం యూదులు ఆవిధంగా చేయడం వలననే! మెస్సీయ మరణం మనలను చీకటిలోనుండి వెలుగులోనికి, అసత్యములోనుండి సత్యములోనికి, మరణములోనుండి జీవములోనికి నడిపిస్తే యూదులను నానా శ్రమలకు గురిచేసింది. ఈ పాపం మామీద మా పిల్లలమీద ఉండును గాక అని తెలిసీ తెలియక వీరు చేసిన పాప ఫలితముగా దాదాపు 1900 సంIIరాలు నానా బాధలకు వీరు గురయ్యారు. క్రీ.శ 70వ సంIIరంలో రోమన్ చక్రవర్తియైన టైటస్‌తో మొదలైన శ్రమలు రెండవ ప్రపంచ యుద్ధం ముగిసేవరకు (1945) కొనసాగాయి. యెరూషలేములో ఉన్న ఆలయం నేలమట్టమయ్యింది. సీయోను రాళ్ళకుప్పయ్యింది. ప్రజలు చంపబడ్డారు. చావగా మిగిలిన వారు ప్రపంచం నలుమూలల చెదరిపోయారు. వారు తమ ధన, మాన, ప్రాణాలు కోల్పోయారు. ఈ విధంగా యూదుల త్యాగఫలితంగానే మనకు రక్షణ వచ్చింది. వారి మెస్సీయను మన రక్షణ కోసం వదలి, వారు శాపాన్ని పొందారు. ఈ ప్రపంచానికి యూదుల నుండియే రక్షణ వచ్చింది అని నేను ఖండితంగా చెప్పేసరికి దిమ్మదిరిగిన నా స్నేహితుడు ఇంకేమీ మాట్లాడలేకపోయాడు. ఇశ్రాయేలీయులకు నిద్రమత్తుగల మనస్సును చూడలేని కన్నులను, వినలేని చెవులను ఇచ్చి మన కన్నులు తెరిపించాడు. మన హృదయాలకు అర్థం చేసుకునే శక్తి ఇచ్చాడు. ఇందునుబట్టి మనం పరమతండ్రికి ఎంతో కృతజ్ఞతాస్తుతులు చెల్లించవలసిన వారమై యున్నాము. యూదులపట్ల ఎంతో కృతజ్ఞతాభావం కలిగి ఉండవలసినవారమై యున్నాము. అలా చేయడం మానేసి వారు దుష్టులు, దుర్మార్గులు అని నిందించడం ఎంతవరకూ న్యాయమో మీరే ఆలోచించండి!! కేవలం 200 సంIIరాలనుండి మాత్రమే మనకు యషువ మెస్సీయను గురించి తెలుసు. 1818లో తెలుగు బైబిలు వచ్చిన తరువాత మాత్రమే మనము పరమతండ్రి గురించి తెలుసుకున్నాము. ఇంతమాత్రమునకే మనము సంబరపడిపోయి యషువ మెస్సీయ మా రక్షకుడు అని చెప్పుకుంటుంటే 6000 సంIIరాలనుండి పరమతండ్రితో సంబంధం కలిగి, తమలోనే పుట్టి, తమ మధ్యే పెరిగిన ఆయన గురించి యూదులు ఇంకెంత

సంబరపడతారంటారు? యషువ మెస్సీయలో ముందు హక్కు వారికి ఉంటుందా లేక మనకు ఉంటుందా? ఇంక కొంత కాలానికి అన్యజనులు మెస్సీయను అంగీకరిస్తున్న సమయము ముగిసిపోనున్నది. అప్పుడు మరల పరమతండ్రి ముందుగా తాను ఏర్పరచుకొన్న అబ్రాహాము సంతానం వైపు తన దృష్టి మరలిస్తాడు. వారిలోనుండి భక్తిహీనతను తొలగిస్తాడని సౌలు రోమీయులకు రాసిన పత్రికలో వివరిస్తున్నాడు. అప్పుడు వారి పాపములన్నీ పరిహరింపబడతాయని ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడతారని ప్రకటిస్తున్నాడు (రోమా 11:26,27). ఎంత అన్యజనులకు అపోస్తలుడైనా, శరీరరీత్యా యూదుడే గాబట్టి తన స్వంత ప్రజలైన ఇశ్రాయేలీయులు రక్షణ పొందవలెనని హృదయపూర్వకంగా అభిలాషిస్తున్నాడు, మరియు పరమతండ్రికి ప్రార్థన చేస్తున్నాడు అపోస్తలుడైన సౌలు (రోమా 10:1)

ఇశ్రాయేలీయులను మంచి ఒలీవ చెట్టుతోను (యిర్మీయా 11:16) అన్యులను అడవి ఒలీవచెట్టుతోను పోలుస్తున్నాడు అపోస్తలుడైన సౌలు (రోమా 11:17). అవిశ్వాసం చేత కొంతమంది ఇశ్రాయేలీయులు నాశనమయ్యారు. మంచి ఒలీవ చెట్టున కొన్ని కొన్ని కొమ్మలు ఆ విధంగా విరిచివేయబడినవి. వాటి స్థానంలో అడవి ఒలీవ చెట్టు కొమ్మలను (అన్యజనులలో కొందరిని) మంచి ఒలీవచెట్టుకు అంటు కట్టడం జరిగింది. ఇప్పుడు ఈ కొమ్మలు ఒకే వేరునుండి గ్రహింపబడిన నీరును పీల్చుకొని మంచి ఒలీవచెట్టు కొమ్మలతో పాటు ఫలించాలి. రెండు రకాల కొమ్మలకు నీరు ఒకటే (వాక్యం ఒకటే). ఈ అడవి ఒలీవచెట్టు కొమ్మలను మంచి ఒలీవచెట్టు భరించుచున్నది గాని కొమ్మలు చెట్టును భరించుటలేదు. కాబట్టి అడవి ఒలీవచెట్టు కొమ్మలు (అన్యజనులు) మంచి ఒలీవ చెట్టు పట్ల (యూదులపట్ల) విధేయత కలిగి ఉండాలి. అట్లా గర్విస్తే వాటిని పెరికివేస్తానని చెట్టును నాటి, దానిని సంరక్షిస్తున్న తోటమాలి హెచ్చరిస్తున్నాడు. యూదులతో మనకు సంబంధంలేదు. వారికంటే మనమే గొప్ప అని విర్రవీగితే మనగతి అంతే!! అన్యజనులు, యూదులతో పాటు సమాన వారసత్వం కలిగి ఒక శరీరమందలి సాటి అవయవములుగా ఉన్నారని లేఖనాలు సెలవిస్తున్నాయి. మరి శరీరమంతా ఒకే రక్తం ప్రవహిస్తుంది గాని వేర్వేరు అవయవాలకు వేర్వేరు గ్రూపుల రక్తం ప్రవహించదు కదా! (సంఘమనే శరీరానికి శిరస్సు యషువ మెస్సీయ) మరి శిరస్సు నుండి వచ్చే ఆదేశాలను అవయవాలు అన్నీ సక్రమంగా పాటించాలి కదా! అలా పాటించని అవయవాలు చచ్చుబడిపోతాయి. వాటికి పక్షవాతం వచ్చింది అంటారు. అవి ఉన్నా శరీరానికి నష్టమే తప్ప లాభం లేదు. మరి సంఘమనే శరీరంలో కొన్ని అవయవాలైన యూదులు విశ్రాంతిదినములను, పస్కా, పెంతెకోస్తు, పర్ణశాలల పండుగలను ఆచరిస్తుంటే, మిగిలిన అవయవాలుగా అన్యజనులు మేము వాటిని ఆచరించం అంటే ఎలా ఉంటుంది? అప్పుడు వీరికి ఆత్మీయ పక్షవాతం వచ్చి చివరకు చచ్చుబడిపోతారు (నిత్యనరకాగ్నికి గురవుతారు) గదా! ఆదినుండి పరమతండ్రి యూదులకు, అన్యజనులకు ఒకటే కట్టడ, ఒకటే విధిని నిర్ణయించాడు (సంఖ్యా 15:15,16) అదే విధముగా **విశ్రాంతిదినమును అపవిత్రపరచకుండా ఆచరించుచు నా నిబంధనను ఆధారము చేసికొనుచు యావెకు దాసులై "యావె" నామమును ప్రేమించుచు ఆయనకు పరిచర్య చేయవలెనని ఆయన పక్షమున చేరు అన్యులను నా పరిశుద్ధపర్వతమునకు తోడుకొని వచ్చెదను** (యెషయా 56:6) అని మెస్సీయగారికి పూర్వమే 2600 సంIIరాలకు ముందే చాలా స్పష్టంగా ప్రవక్తయైన యెషయా ద్వారా ప్రకటింపజేసాడు. మరి ఈ మూర్ఖ జనాంగం ఆయన మాట వింటే గదా! పైగా ఆదివారమే చేస్తామని కొందరు, ఏ రోజైనా చెయ్యొచ్చు అని కొందరు పిచ్చి బోధలు చేసి పరమతండ్రికి కోపం రప్పిస్తున్నారు. తొండ ముదిరి ఊసరవెల్లి అయిందని, అసలైన సబ్బాతు ఆరాధనను వదిలేసి సన్‌డే స్కూల్, యూత్ సన్‌డే, స్త్రీల సమాజం అంటూ వెర్రిమొర్రి వేషాలు వేస్తున్నారు.

సహోదరులారా! వ్రాయుటకు ఇంకను అనేక విషయాలు ఉన్నవిగాని చివరిగా ఒక మాట! యషువ మెస్సీయ రక్తం ద్వారా యూదులతో అన్యజనులు సహపౌరులును, సమాన వారసత్వం కలిగినవారుగా ఉన్నారని కాబట్టి యూదులు పాలికినట్లే ఆయన నామమును యషువ మెస్సీయ పలుకుచూ, యూదులు ఆరాధించే విశ్రాంతి, నెలపొడుపు దినములలో ఆయనను ఆరాధించడం, యూదులకివ్వబడిన పస్కా/పులియని రొట్టెల పండుగ, పెంతెకోస్తు, పర్ణశాలల పండుగలను చేయాలని ప్రవక్తలద్వారా, అపోస్తలుల ద్వారా పరమతండ్రియైన యావె ప్రకటిస్తున్నాడు. ఇశ్రాయేలీయులు, అన్యులు వేర్వేరు అని, ఇశ్రాయేలీయుల పండుగలు వేరు, క్రైస్తవుల పండుగలు వేరు అంటూ క్రైస్తవులు ఆదివారం ఆరాధన, క్రిస్మస్, న్యూ ఇయర్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగలు చేయాలని సాతాను క్రైస్తవ బోధకుల ద్వారా ప్రకటింపజేస్తూ వాటిని జరిగిస్తున్నాడు. ఇప్పుడు మీరు పరమతండ్రి మాట విని ఆయన ఆజ్ఞాపించినట్లు చేస్తారా? లేదా ప్రస్తుతం జరుగుతున్నట్లుగానే అపవాది మార్గంలో నడుస్తారా? జీవమును, మరణమును మీ యెదుట ఉంచబడియున్నవి. మీరు ఏమి కోరుకుంటారో మీ ఇష్టం. మీరు మా ఈ సువార్తను విని మారితే రక్షణ సువార్త అవుతుంది. నమ్మకపోతే పరమతండ్రికి సాక్ష్యార్థమైన సువార్త అవుతుంది. ఈ విషయంలో మీకేమైనా సందేహాలు ఉంటే ఈ పత్రిక ఎడిటర్ బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ గారిని సంప్రదించండి. పరమతండ్రి మిమ్ములను సత్యమైన మార్గంలో నడిపించును గాక! ఆమేన్!

– బ్రదర్ పి. రాజు

"ఎవనికి యాకోబు సర్వశక్తుడు సహాయుడగునో...ఎవడు తన తండ్రియైన యావె మీద ఆశపెట్టుకొనునో వాడు ధన్యుడు" (కీర్తన 146:5) దావీదు సర్వశక్తునియందు ఆశపెట్టుకున్నాడు. ఫలితంగా అతను ఎంతగానో దీవించబడ్డాడు అంటే పోగొట్టుకున్న రాజ్యాధికారం తిరిగి పొందుకున్నాడు. అతని వంశము నుండే సర్వాధికారియైన మెస్సీయ జన్మించారు (మత్తయి 1:1) కాగా మన ఆశలు నెరవేరడం, నెరవేరకపోవడం మనము ఆశపెట్టుకునే దానిపై ఆధారపడి ఉంటుంది. అంతేకాదు మన ఆశే మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. జ్ఞానముగల సర్వశక్తుని జనులు సరియైన దాని మీద ఆశపెట్టుకొని తన జీవితాన్ని ధన్యమైనదిగా మలుచుకుంటారు. మంచి భవిష్యత్తును పొందుకుంటారు కూడా. మన ఆశ మన చేతుల్లోనే ఉంది. కాదంటారా?

**2. కష్టసుఖాలు :** కష్టసుఖాలు పగలు రాత్రి వంటివే... ఒకదాని వెంబడి ఒకటి వస్తుంటాయి. ఒక మనిషి జీవితంలో కేవలం కష్టాలే ఉండవు. అలాగే సుఖాలు మాత్రమే ఉండవు. ఈ రెండింటిని మనిషి జీవితానికి జత చేసిన సర్వశక్తుని ఆలోచన ఏమిటో ప్రసంగి తెలియజేస్తున్నాడు. "నరులు అభ్యాసము పొందవలెనని సర్వశక్తుడు వారికి పెట్టియున్న కష్టానుభవమును నేను చూచితిని. దేని కాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు (ప్రసంగి 3:10) "కావున సంతోషముగా నుండుట కంటెను, తమ బ్రదుకును సుఖముగా వెళ్లబుచ్చుటకంటెను, శ్రేష్ఠమైనదేదియు నరులకు లేదని నేను తెలుసుకొంటిని" (ప్రసంగి 3:12) అంటూ సుఖం కోసము, సంతోషం కోసము తాపత్రయపడే నరుని అంతరంగాన్ని ఆవిష్కరించాడు. ఒక రోజు గడవాలంటే రాత్రిపగలు ఎలా గడవాలో, ఒక జీవితం గడవాలంటే కష్టసుఖాలను అనుభవించి తీరాలి. అయితే....కష్టం వచ్చినప్పుడు ఆదుకునేవారే నిజమైన బంధువులు, స్నేహితులు. అలా ఆదరించే ఆత్మబంధువు, చిరకాల స్నేహితుడు అయిన పరమతండ్రి సదాకాలము తన జనులకు ఆదరణ కలుగజేస్తాడు. కష్టసమయంలో ఆయన వారిని రక్షిస్తాడనే భరోసా కలుగజేసే వాక్యము ఇది – "వారు కష్టకాలమందు యావెకు మొఱ్ఱపెట్టిరి ఆయన వారి ఆపదలలోనుండి వారిని విడిపించెను." (కీర్తన 103:6, 13,20). మరియు కష్టపడి పనిచేసిన తరువాత ఆ కష్టార్జితము వలనే మనిషికి సుఖానుభవాన్ని కలుగజేస్తాడాయన ఇందుకు ఋజువుగా...."మరియు ప్రతివాడు అన్నపానములు పుచ్చుకొనుచు తన కష్టార్జితమువలను సుఖమనుభవించుట సర్వశక్తుడు ఇచ్చు బహుమానమే అని తెలుసుకొంటిని (ప్రసంగి 3:13) ఒకడు తన కష్టార్జితాన్ని అనుభవించుటే సుఖము. అది సర్వశక్తుడు ఇచ్చు బహుమానము. కాగా ఈ బహుమానాన్ని ఆయన తన ప్రియులకు అందజేస్తాడనటంలో ఎలాంటి సందేహము లేదు. మీరు కష్టకాలములో ఉన్నప్పటికీ ఆయనకు ప్రియులుగా ఉంటే మీ కొరకు యావె బహుమతి సిద్ధపరచబడియున్నది.

**3. గెలుపు ఓటములు :** గెలుపుని అంగీకరించినంత తేలికగా ఓటమిని అంగీకరించటం అంత తేలిక కాదు. జీవితంలో గెలవాలనే ప్రతివారూ గురియొద్దకు పరిగెడతారు. కానీ నిజమైన విజేత గురిని చేరుకున్నవారే. మనుష్యులలో అనేకులు లోకంలో ఉన్నవాటిపైనే గురిపెడతారు. ఉదాహరణకు ఒక విద్యార్థి...ర్యాంకు కొరకు, ఒక ప్రేమికుడు....ప్రియురాలి కొరకు, ఒక వ్యాపారి...లాభార్జన కొరకు, ఇలా చాలానే గురులు ఉన్నప్పటికి సరియైన గురి మాత్రం...యషువను చేరుకోవడమే. లోకంలో ఉన్నవాటిని సంపాదించలేక ఓటమి పాలు కావొచ్చు. ఈ ఓటమి విజేతగా ఎదగటానికి మరో అవకాశంతో పాటు, సమయాన్ని ఇవ్వగలదు. కానీ యషువను చేరుకోకపోతే మాత్రం మరో అవకాశం, సమయం రెండూ ఉండవు. ఓటమిని ఒప్పుకొని దూరంగా జరగటం....నరకాగ్నికి నడిచిపోవటమే. నాకైతే జీవితంలో దేనిలోనైనను ఓడిపోవచ్చు, కాని యషువలో ఓడిపోకూడదు. ఎందుకంటే ఆ ఓటమి శాశ్వతమైనది దాని ఫలితం అత్యంత చేదైనది. ఆ ఓటమి చివర ఏడ్పును, చీకటియు, పండ్లుకొరుకుటయు ఉండును. అయితే జయించువానికి ఎన్ని బహుమానాలను మెస్సీయ సిద్ధపరిచారో తెలుసుకుంటే గెలుపు కోసం కసి పెరుగుతుందన్న మాట నిశ్చయం గనుక వాటిని మీముందు ఉంచుచున్నాను.

- జయించువానికి, సర్వశక్తుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును.......(ప్రకటన 2:7)
- జయించువాడు రెండవ మరణము వలన ఏ హానియు చెందడు...........................(ప్రకటన 2:11)
- జయించువానికి, మరుగైయున్న మన్నా భుజింపనిత్తును.....................................(ప్రకటన 2:17)
- నేను నా తండ్రివలన అధికారము పొందినట్టు జయించుచు, అంతము వరకూ నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను.................(ప్రకటన 2:26)
- జయించువాడు, ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనుచు, జీవగ్రంథములో నుండి అతని పేరు ఎంతమాత్రమును తుడుపుపెట్టక, నా తండ్రి యెదుటను, ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును............................................(ప్రకటన 2:5)
- జయించువానిని, నా సర్వశక్తుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను..................(ప్రకటన 3:12)
- జయించువానిని నాతో కూడా నా సింహాసనమునందు కూర్చుండ నిత్తును ..................(ప్రకటన 3:21)

జయించునట్లు సర్వశక్తుడు దీవించును గాక !

– మీ ఆత్మీయ సహోదరి దివ్య

(తదుపరి వర్తమానము వచ్చే సంచికలో చూడండి)

# సూర్యుని క్రింద

సర్వశక్తునియందు నిలిచియున్న మీకు షలోం. ఆయన మహాకృపనుబట్టి మిమ్మును మరల కలుసుకొను అవకాశమును పొందియున్నాను. జ్ఞానానుసారముగా మాట్లాడుటకు సహాయము చేయువాడు ఆయనే. అందునుబట్టి నిరంతరము పరిశుద్ధునికి స్తుతి కలుగునుగాక! ఈ వాక్యమునకు ప్రేరణ మన ఈ జీవితమే. ఇది మొదలయ్యేది సూర్యుని క్రిందే. నా జీవితం ఇలానే ఉండాలి అనో లేక నేను ఇలాగే జీవిస్తాను అనో ఏ మనిషి నిర్దేశించుకోలేడు. ఎందుకంటే – "ఆకాశము క్రింద జరుగునది అంతటిని జ్ఞానము చేత విచారించి గ్రహించుటకు నా మనస్సు నిలిపితిని వారు దానిచేత అభ్యాసము నొందవలెనని సర్వశక్తుడు మానవులకు ఏర్పాటు చేసిన ప్రయాసము బహు కఠినమైనది. (ప్రసంగి 1:13)

అవును....మనిషికి సరైన శిక్షణ ఇవ్వడానికి ఆయన కఠినమైన ప్రయాసమే ఏర్పాటు చేసాడు. అందుకే మనకు ఇష్టమైనట్లు జీవించలేము. ఎప్పుడూ సుఖంగానూ జీవించలేము. ఈ విషయాన్ని ఎవ్వరూ కాదనలేరు. ఈ కఠిన ప్రయాసలో భాగంగా ప్రతీవానికి వారు వీరు అనే బేధం లేకుండా సృష్టికర్త కొన్నింటిని అనుభవింపజేస్తాడు. అందరి అనుభవాలు ఒకేలా ఉండకపోవచ్చు. అందరి పరిస్థితులు ఒక్కటి కాకపోవచ్చు కానీ ఒకటి మాత్రం వాస్తవం. అదేమంటే ప్రతీమనిషి జీవితంలో తప్పనిసరిగా చోటు చేసుకునే ఏడు అంశాలు ఉన్నాయి. అవే....

1. ఆశ నిరాశలు 2. కష్టసుఖాలు 3. గెలుపు ఓటములు 4. లాభనష్టాలు
5. దు:ఖము సంతోషము 6. తప్పు ఒప్పులు 7. జీవ మరణములు

జీవితాన్ని కాచి వడపోసిన అనుభవము నాకు లేదు కానీ, పరిశుద్ధగ్రంథములో వీటి ప్రస్తావన చదివినప్పుడల్లా అన్ని వేళలా మనిషి ఎలా జీవించాలో స్పష్టమైపోతుంది. ఎప్పుడూ సుఖమే కోరుకునే మనిషికి వాస్తవము ఏమిటో తెలియజేస్తుంది. ఆ వాస్తవాన్ని గ్రహించడానికి మనసు నిలుపుదాం. సత్యాన్ని స్వీకరిద్దాం.

**1. ఆశ నిరాశలు :** వస్తువు మీదో, మనిషి మీదో, సంపద మీదో లేక ఏదో ఒక క్షణికమైన దాని మీదో ఆశపెట్టుకుంటారు చాలామంది. అది అందకపోయేసరికి నిరాశ మేఘాలు కమ్ముకుంటాయి. ఆశే మనిషిని బ్రతికిస్తుంది అంటారు. ప్రతీ మనిషి తన జీవిత మజిలీలో ఆశ లేకుండా జీవించలేడు. అంతటిలో, అందరిలో ఉండేది ఆశే. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే మనిషి దేని మీద ఆశపెట్టుకోవాలి? శాశ్వతమైన వాటిపైనా? లేక అశాశ్వతమైన వాటిపైనా? గొఱ్ఱెలు కాచేవాడిగా ఉన్న తనను మహారాజుగా సర్వశక్తుడు నియమించినప్పటికి తన బాహ్యకనులకు కనిపించేవాటిపై ఆశను పెంచుకోక, శాశ్వతకాలము నిత్యనివాసియైన పరలోకతండ్రి మీదనే ఆశపెట్టుకున్నాడు దావీదు. "నీతట్టు నా చేతులు చాపుచున్నాను ఎండిపోయిన భూమివలె నా ప్రాణము నీ కొరకు ఆశపడుచున్నది" (కీర్తన 143:6) అంటూ తన ఆశ ఏమిటో తెలియపరిచాడు అతడు. అవును.....

# పస్కా పండుగకు ఆహ్వానము

ప్రియ సహోదరుడా! సహోదరీ!

పరిశుద్ధగ్రంథములో పరమతండ్రియైన యావె మనకు అనుగ్రహించిన పండుగలు చాలా విలువైనవి. ఈ సంవత్సరం పస్కా పండుగ ఏప్రిల్ 24వ తేదీ సాయంత్రం వచ్చియున్నది. కావున పస్కా పండుగకు సిద్ధపడి విశ్వాసులందరూ ఏప్రిల్ 24వ తేదీ ఉదయమునకే "జీవముగల ఎలోహీం సమాజము"నకు రావలసినదిగా కోరుచున్నాము.

బాప్తిస్మములు తీసుకొన నిర్ణయించుకొనినవారు మాకు ముందుగా తెలియపరచగలరు. అలాగే దూరము నుండి పస్కా పండుగకు వచ్చువారు ముందుగానే మందిరమునకు రావలసినదిగా తెలియపరచుచున్నాము. క్రొత్తగా వచ్చు సహోదరులు మలికిపురం సెంటర్‌కు వచ్చిన తర్వాత (9849385038/08862 227613) నెంబర్లకు ఫోన్ చేస్తే మీ కొరకు వ్యాన్ పంపిస్తాము.

అందరికీ షలోం.

# ఎడిటర్ నోట్

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సంIIర చందా రూ.100/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తిస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. ఈ పత్రిక ప్రస్తుత కాలంలో కేవలం ఒక్క కుటుంబం ద్వారా మాత్రమే 2000 కాపీలు ప్రింట్ చేయబడుచున్నది. పుస్తకములు వ్రాయు సందర్భముగా మీ దశమభాగములను పంపించవలసి ఉన్నది. మన పరిచర్య ద్వారా బాప్తిస్మము పొంది సత్యములో నడుచుచూ దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును. మన పరిచర్య కొరకై ప్రార్థించండి.

| | | |
|---|---|---|
| Isaac E. Kusuma | Isaac E. Kusuma | Isaac E. Kusuma |
| Online AcNo.30961655735 | OnlineAcNo.10025001028 | Online AcNo.62128006892 |
| Bank Code 12696 | Bank Code 0361 | Bank Code 21219 |
| State Bank of India | Andhra Bank | State Bank of Hyderabad |
| Malikipuram-533 253 | Malikipuram-533 253 | Malikipuram-533 253 |
| E.G.Dist | E.G.Dist | E.G.Dist |

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533253. E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved